ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సాయిబాబా

గుర్రంపోడ్, అక్టోబర్ 8: ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమల శాఖ అధికారి వీవీఎస్ సాయిబాబా అన్నారు. మంగళవారం మండలంలోని కొప్పోలు రైతు వేదికలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ రేటు టన్నుకు రూ.17,043కు పెరిగిందన్నారు. అనంతరం ఆయిల్‌పామ్ తోటల్లో ఎరువుల యాజమాన్యం, నేలలు, నీటి యాజమాన్యం, గెలల కోత వంటి అంశాలపై వివరించారు. జిల్లా ఉద్యానవనశాఖ ఏడీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ మొక్కలు ఆరోగ్యంగా, బలంగా ఉండేలా చూస్తేనే నాణ్యమైన దిగుబడులు వస్తాయన్నారు. సదస్సులో పంతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ బి.యాదగిరి, మల్లేపలి ఉద్యానవన శాస్త్రవేత్త సీహెచ్ రాజాగౌడ్, అనుముల ప్రాంతీయ ఉద్యానవన అధికారి కె.మురళి, జిల్లా మేనేజర్ ఎన్.రవీందర్‌రెడ్డి, మైక్రో ఇరిగేషన్ అధికారులు విద్యాసాగర్, నజీమా, రైతులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఉద్యానవనశాఖ అధికారి సాయిబాబా

సమతుల ఆహారంతో ఆరోగ్యం :డాక్టర్ శిల్ప

శాలిగౌరారం, అక్టోబర్ 8 : సమతుల ఆహారం తీసుకున్నప్పుడే గర్భిణులు ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారి సూర్యశిల్ప అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఫాస్ట్ జోన్ చైర్మన్ యర్ర శంభులింగారెడ్డి, దాతలు దేవరశెట్టి మహేశ్, శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్, గంట అంజిరెడ్డి, దునక వెంకన్న పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న మండల వైద్యాధికారి శిల్ప

అలిగి బయటికెళ్లిన వ్యక్తి మృతదేహం లభ్యం

మిర్యాలగూడ, అక్టోబర్ 8: కుటుంబ సభ్యులపై అలిగి ఇంటి నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి నాగార్జునసాగర్ ఎడమకాల్వలో శవమై తేలిన ఘటన మంగళవారం మిర్యాలగూడలో చోటు చేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సంతోష్‌నగర్‌కు చెందిన మోతాల నర్సింహ(50) మద్యం మత్తులో కుటుంబసభ్యులపై అలిగి ఈ నెల 7న ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. ఆ తర్వాత తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో అదేరోజు సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు చెరువులో వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గరిడేపల్లి పోలీసులు మృతుడి ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేయగా మిర్యాలగూడ పోలీసులు వాటిని మృతుడి కుమారుడు సంకేత్‌కు చూపగా అది తన తండ్రి మృతదేహంగా గుర్తించాడు. దాంతో మిర్యాలగూడ పోలీసులు మృతదేహన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ నాగార్జున తెలిపారు.

మల్బరీ రైతుకు రెయిన్‌గన్ పరికరాలు అందజేత

నల్లగొండ సిటీ, అక్టోబరు 8 : కనగల్ మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన మల్బరీ రైతు జెల్లా పుండరీకంకు కేవీకే ఆధ్వర్యంలో మంగళవారం రెయిన్‌గన్ పరికరాలను అందించారు. ఐసీఏఆర్, కేవీకే గడ్డిపల్లి ఆధ్వర్యంలో తుంపర్ల సేద్యం ద్వారా మల్బరీ తోటల పెంపకం కోసం ప్రయోగాత్మకంగా వ్యవసాయ శాత్తవేత్త డాక్టర్ మాధురి ఐదుగురు రైతులను ఎంపిక చేశారు. అందులో ఉత్తమ అభ్యుదయ రైతుగా ఎంపికైన పుండరీకంకు పరికరాలు అందించారు.

మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో పసికందు మృతి

- వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందిందని కుటుంబ సభ్యుల ఆందోళన

మిర్యాలగూడ, అక్టోబర్ 8: పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ప్రసవం కోసం వచ్చిన మహిళకు వైద్యులు సిజేరియన్ చేయగా శిశువు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు మంగళవారం ఆందోళన చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలం అంజనపల్లికి చెందిన గర్భిణి మౌనికను డెలివరీ కోసం కుటుంబ సభ్యులు రెండు రోజుల క్రితం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. నెలలు నిండినా నొప్పులు రాకపోవడాన్ని గుర్తించిన వైద్యులు మంగళవారం సిజేరియన్ చేశారు. ఈ క్రమంలో పసికందు మృతిచెందింది. ఆస్పత్రిలో చేర్పించినప్పుడు అంతా బాగానే ఉందని, నార్మల్ డెలివరీ అవుతుందని చెప్పిన వైద్యులు తమకు సమాచారం ఇవ్వకుండానే హడావుడిగా ఆపరేషన్ చేశారని కుటుంబసభ్యులు ఆరోపించారు. ఉదయం సిజేరియన్ చేస్తే సాయంత్రం వరకు కూడా పసికందును చూపలేదని, సాయంత్రం చనిపోయిందని డాక్టర్లు చెప్పారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే పసికందు మృతిచెందిందని బంధువులు ఆందోళనకు దిగారు. కాగా డెలివరీ సమయంలో పసికందు మృతిచెందడంలో వైద్యుల నిర్లక్ష్యం లేదని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌సమరద్ తెలిపారు. సాధ్యమైనంతవరకు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నించామని, బేబీ హార్ట్ బీట్ తక్కువగా ఉండడాన్ని గుర్తించి ఆపరేషన్ చేశామని చెప్పారు. అప్పటికే ఉమ్మునీరు మింగడం వల్ల పసికందు మృతి చెందినట్లు చెప్పారు. ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని టూటౌన్ సీఐ నాగార్జున తెలిపారు.

ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై మండల ప్రత్యేకాధికారుల సమీక్ష

కనగల్ : సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు

నల్లగొండ రూరల్, అక్టోబర్ 8 : మండలంలో బుధవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ఖాద్రి ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ వసతి కల్పించాలన్నారు. ధాన్యం తూకాల్లో తేడాలు రాకుండా చూడాలని, 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కాంటా వేయాలని సూచించారు. గన్నిబ్యాగులు, తేమ శాతాన్ని కొలిచే యంత్రాలు, కాంటాలు సరి చూసుకోవాలన్నారు. సమావేశంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, ఏఓ శ్రీనివాస్, ఏపీఎం వినోద, ఏపీఓ స్ఫూర్తి, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కొప్పుల జయలక్ష్మి, ఏఈఓలు, వీబీకేలు పాల్గొన్నారు.

సమస్యలు తలెత్తకుండా చూడాలి

నల్లగొండ సిటీ : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఏఓ అమరేందర్, ఎంపీఓ సుమలత, ఏపీ ఎం సంకుహరి, పీఏసీఎస్ కార్యదర్శి రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

- తిప్పర్తి : ధాన్యం కొనుగోళ్లపై మండల ప్రత్యేకాధికారి ఛాయదేవి మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏ ఈ సన్నిరాజు, ఎస్ఐ సాయిప్రశాంత్, ఏపీఎం శ్రీదేవి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.
- శాలిగౌరారం : మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి చరిత మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఏఓ సౌమ్యశృతి, అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై సమావేశం

పెద్దవూర : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ పీఏసీఎస్ ఆధ్వర్యంలో సన్న రకం వరి ధాన్యం కొనుగోలుకు స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సమావేశంలో ఎంపీడీఓ మానె ఉమాదేవి, ఐబీ ఏఈ మల్లయ్య, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం లలిత, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

- మిర్యాలగూడ రూరల్ : స్థానిక రైతు వేదికలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై మంగళవారం వ్యవసాయ, ఐకేపీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మండల ప్రత్యేకాధికారి భూక్యా దేవిసింగ్ పాల్గొని పలు సూచనలు చేశారు. కేంద్రాల్లో రైతులకు తగిన వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిశర్మ, ఏఓ ధీరావత్ సైదానాయక్, రమేశ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.
- అడవిదేవులపల్లి : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఓ ఆర్.దస్రునాయక్ మాట్లాడుతూ కేంద్రాల వద్ద సన్న రకం, దొడ్డురకం ధాన్యాలను వేర్వేరుగా కొనుగోలు చేయాలని సూచించారు. ఎంపీడీఓ ఎండీ.మొహసిన్‌బిన్ అహ్మద్, ఏపీఎం శేషయ్య పాల్గొన్నారు.
- మునుగోడు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై మండల ప్రత్యేకాధికారి, డీపీఓ మురళి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సారి సన్నధాన్యం కూడా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.

అడవిదేవులపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా జిల్లా వాసులు

పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గంలో చోటు సాధించిన జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు

రామగిరి, అక్టోబర్ 8 : పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా పలువురు జిల్లా వాసులు ఎన్నికయ్యారు. నల్లగొండకు చెందిన సీనియర్ ఉపాధ్యాయుడు వనం లక్ష్మీపతి అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, సంఘం అభివృద్ధితో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైన వారిని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డీవీఎస్ ఫణికుమార్, జానారెడ్డి, కార్యదర్శి అద్దంకి సునీల్ అభినందించారు.

- నల్లగొండ సిటీ : ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ఎన్నికయ్యారు. ఆయన కనగల్ మండలంలోని చిన్న మాదారం జడ్పీ హెచ్ఎస్‌లో టీచర్‌గా పని చేస్తున్నారు.
- పెద్దవూర : పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా పెద్దవూర మండలం బెట్టెల తండా ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు వడ్డెపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాకి కృషి చేస్తానన్నారు.
- మిర్యాలగూడ : పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా మిర్యాలగూడలోని ఎన్ఎస్పీ క్యాంప్ పీఎస్‌లో ఉపాధ్యాయుడు గుత్తి కొండ సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు.

వెంకటేశ్వర్‌రెడ్డి

చిట్యాల ఉపాధ్యాయులు

చిట్యాల : పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గంలో మండలానికి చెందిన 8 మంది ఉపాధ్యాయులకు చోటు లభించినట్లు సంఘం మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అసోసియేట్ అధ్యక్షులుగా బాదం భిక్షపతి, బచ్చు లుకేందర్‌రెడ్డి, దంతూరి సైదులు, పల్‌రెడ్డి యుగంధర్‌రెడ్డి, కందాల చంద్రారెడ్డి, సోమగాని సైదులు, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వల్లం నాగరాజు, కార్యదర్శులుగా ఆరెడ్ల వెంకట్‌రెడ్డి, దారా గోవర్ధన్ ఎన్నికయినట్లు వారు పేర్కొన్నారు.

దసరాకైనా రైతు భరోసా విడుదల చేయాలి

- ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ నర్సింహ

మర్రిగూడ,అక్టోబర్ 8 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సీజన్లు గడిచినా రైతులకు రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందలేదని, కనీసం దసరాకైనా అందించాలని ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ బాలం నర్సింహ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండలంలోని శివన్నగూడెం సొసైటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లోని సగానికి పైగా రైతులకు పలు కారణాలతో రుణమాఫీ జరుగలేదన్నారు. అప్పులు తెచ్చి పంటలు సాగు చేస్తున్న రైతులకు దసరా పండుగకైనా రైతుభరోసా సాయాన్ని అందించి ఆదుకోవాలని కోరారు. తాము అధికారంలోకి రాగానే శివన్నగూడెం ముంపు బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారని, వారికి న్యాయం చేసి ప్రాజెక్టును తొందరగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం సొసైటీలో పనిచేస్తున్న సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా దుస్తులు అందించారు.

సొసైటీ సిబ్బందికి దుస్తులను అందజేస్తున్న ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ బాలం నర్సింహ

మునుగోడులో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి : డీవైఎఫ్ఐ

మునుగోడు,అక్టోబర్8: నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం తాసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కట్టా లింగస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లలేక ఉన్నత చదువులకు నోచుకోవడం లేదన్నారు. 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు కోసం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి యాస రాణి వంశీకృష్ణ,పగిళ్ల యాదయ్య పాల్గొన్నారు.

'ఉద్యోగపత్రాల పంపిణీ సభలో డీఏను ప్రకటించాలి'

మిర్యాలగూడ, అక్టోబర్ 8: కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు జారీ చేయనున్న ఎంపిక పత్రాల పంపిణీ సభలో సీఎం రేవంత్‌రెడ్డి డీఏ గురించి ప్రకటన చేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో దసరా పండుగ ఆనందాన్ని నింపాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్ కోరారు. మంగళవారం స్థానిక విలేకరుతో మాట్లాడుతూ 2022 నుంచి రావాల్సిన డీఏతోపాటు 2023 జూన్ నుంచి పీఆర్‌సీ అమలుపై ఆశగా ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. వీటిపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేయాలని కోరారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

నల్లగొండ రూరల్,అక్టోబర్ 8: మండలంలోని కంచనపల్లి జడ్పీహెచ్ఎస్ ఆవరణలో మంగళవారం ఐసీడీఎస్ రాములబండ సెక్టార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐసీడీఎస్ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

త్రిపురారం పీహెచ్‌సీలో

త్రిపురారం : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. కార్యక్రమంలో డాక్టర్ రమావత్ శంకర్, సూపర్‌వైజర్లు పుట్టా గోపాల్‌రెడ్డి, కమలమ్మ, సీహెచ్‌ఓ వెంకటయ్య, ల్యాబ్ టెక్నీషియన్ వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ..

రామగిరి : జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం రాత్రి నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తన సతీమణి పూజతో కలిసి ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ప్రజలకు పోలీసుశాఖ తరపున బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్‌బీ డీఎస్పీ రమేశ్, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఏఓ శ్రీనివాస్, సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఆర్ఐలు నాయుడు, సంతోష్, మహిళా సిబ్బంది, కుటుం సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

త్రిపురారం : బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న పీహెచ్‌సీ సిబ్బంది

నల్లగొండ రూరల్ : బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న సీడీపీఓ తూముల నిర్మల

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

- డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

నకిరేకల్, అక్టోబర్ 8 : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ సూచించారు. మండలంలోని ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పీహెచ్‌సీ పరిధిలో అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి యోగస్వి మాట్లాడుతూ మొత్తం 10 జ్వర కేసులు నమోదవగా 6 నమూనాలను సేకరించి పరీక్షించగా మలేరియా, డెంగ్యూ లక్షణాలు కనిపించలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, హెచ్ఈఓ నర్సింహాచారి, ల్యాబ్ టెక్నీషియన్ సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యాధికారి యోగస్వితో మాట్లాడి వివరాలు సేకరిస్తున్న డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

యువత క్రీడల్లో రాణిస్తే సమాజంలో గుర్తింపు

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 8: యువకులు క్రీడల్లో రాణించి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి యువత క్రీడలను వదిలి సెల్‌ఫోన్లతో కాలక్షేపం చేస్తున్నారని, వారిని దృష్టిని క్రీడల వైపు మళ్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, స్కైలాబ్‌నాయక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

దేశ సేవలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

- ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి లక్షారెడ్డి

రామగిరి, అక్టోబర్ 9: దేశసేవలో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి కల్నల్ టీఎం.లక్షారెడ్డి సూచించారు. నల్లగొండలోని ఎన్‌సీసీ 31(టీ) ఎన్‌సీసీ బెటాలియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్స్ స్కూల్లో మంగళవారం ఏర్పాటు చేసిన ఎన్‌సీసీ వార్షిక క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్‌సీసీలో చేరడంతో క్రమశిక్షణతో పాటు మంచి ప్రవర్తన వస్తుందన్నారు. శిక్షణకు సంబంధించిన సర్టిఫికెట్ విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా విద్యార్థులకు డ్రిల్, ఫైరింగ్, గేమ్స్, సాంస్కృతిక శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణ శిబిరం ఈ నెల 11 వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ శశిధర్‌రావు, సుబేదార్ మేజర్ ఎల్.మాధవరావు, వివిధ పాఠశాలల ఎన్‌సీసీ అధికారులు 600 మంది క్యాడెట్లు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్స్ శిక్షణలో మాట్లాడుతున్న కమాండింగ్ అధికారి కల్నల్ లక్షారెడ్డి

ఈదులూరులో కృష్ణయ్య విగ్రహావిష్కరణ

కట్టంగూర్, అక్టోబర్ 8 : కుమ్మర సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు దివంగత నిమ్మనగోటి కృష్ణయ్య విగ్రహాన్ని మండలంలోని ఈదులూరు గ్రామంలో ఏర్పాటు చేయగా మంగళవారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంతిరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృష్ణయ్య చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, కోశాధికారి ఆమంచి రాజలింగం, కుమ్మరి లక్ష్మీనారాయణ, ఏడుకొండల వెంకటేశం, రాచకొండ కృష్ణయ్య, ఆమంచి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఐతగోని వెంకటనారాయణ, కృష్ణయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కుమ్మర సంఘం నాయకులు

వరిలో తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్

త్రిపురారం, అక్టోబర్ 8: వరిలో తెగుళ్ల బెడదను అరికట్టేందుకు రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని అంజనపల్లి పరిధిలోని పాల్తీతండా గ్రామంలో రైతులు సాగు చేసిన వరి పొలాలను ఆయన సందర్శించారు. ఆయన వెంట ఏఓ పార్వతీచౌహాన్, ఏఈఓ నాగరాజు, రైతులు గణేశ్, లక్పతి, బాలు, కృష్ణ ఉన్నారు.

పాల్తీతండాలో వరి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

కోదాడ అడిషనల్ పీపీగా వెంకటేశ్వర్లు

చిట్యాల, అక్టోబర్ 8 : కోదాడ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా చిట్యాలకు చెందిన సిలివేరు వెంకటేశ్వర్లును నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. వెంకటేశ్వర్లు 29 సంవత్సరాలుగా కోదాడ బార్ అసోసియేషన్ నుంచి అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి కృతజ్ఞతలు తెలిపారు. వెంకటేశ్వర్లును స్థానికులు అభినందించారు.

వెంకటేశ్వర్లు

సమస్యలు పరిష్కారించాలని మంత్రికి గెస్ట్ ఫ్యాకల్టీల వినతి

రామగిరి, అక్టోబర్ 8: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న అధ్యాపకులు మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్‌బాబు, ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, ఎమ్మెల్సీ కోదండరాంను కలిశారు. తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగ్ శంకర్ ఆధ్వర్యంలో వారిని కలిసి తమ మొర వినిపించారు. రెగ్యులర్ ఫ్యాకల్టితో సమానంగా పనిచేస్తున్నామని, పెరిగిన ధరలకు అనుగుణంగా తమకు వేతనాలు పెంచాలని, తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అతిథి అధ్యాపకులను ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేయాలని, 12 నెలల వేతనాలు ఇవ్వాలని కోరారు. ఆయన వెంట అతిథి అధ్యాపకులు గోవర్ధనగిరి, మామిడి లింగస్వామి, రాకేశ్ ఉన్నారు.